క్లుప్తంగా

బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న శివాజీ తదితరులు

కేశంపేట: కేంద్రం బీజేపీ ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, మళ్లీ అధికారంలోకి వస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ముల్తాంకార్ శివాజీ అన్నారు. మండల కేంద్రంలోని 119, 120 బూత్‌లలో బుధవారం బీజేపీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ.. గ్రామాల్లో నిర్మించిన వైకుంఠధామాలు, రైతువేదికలు, గ్రామాల్లో వీధి లైట్లు, స్వచ్ఛభారత్‌లో పారిశుద్ధ్య పనులను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నిధులతో చేపట్టినట్లు తెలిపారు. కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి రావాలంటే మహబూబ్‌నగర్ ఎంపీగా డీకే అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు శ్రీను, యుగంధర్, సందీప్, శివ, శ్రీశైలం, సాయిరాం, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

దైవభక్తి అలవర్చుకోవాలి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శంకర్

కొందుర్గు: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. గురువారం జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని పద్మారం గ్రామంలో నిర్వహించిన నాభిశిల ప్రతిష్ఠ, వీరన్నపేట గ్రామంలో శివగంగ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవితంలో దైవారాధనకు కొంత సమయం కేటాయించాలన్నారు. దైవభక్తితో మానసిక ప్రశాంతత కలుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు రాజు, నాయకులు చంద్రశేఖర్, నర్సింలు, రాములు, భాస్కర్, రజిత, ఆంజనేయులు, వెంకట నర్సింహారెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యకు తొలిమెట్టు అంగన్‌వాడీ కేంద్రం



మాట్లాడుతున్న సీడీపీఓ నాగమణి

కొందుర్గు: చిన్నారి విద్య ప్రారంభానికి అంగన్‌వాడీ కేంద్రం తొలిమెట్టు లాంటిదని ఐసీడీఎస్ సీడీపీఓ నాగమణి అన్నారు. గురువారం కొందుర్గు మండలంలోని శ్రీరంగాపూర్, సోమారంపహాడ్, మహదేవ్‌పూర్, చిన్నఎల్కిచర్ల, అయోధ్యాపూర్ తండా, జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని పెద్దఎల్కిచర్ల గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీఓ నాగమణి హాజరై మాట్లాడారు. మూడేళ్లు నిండిన చిన్నారులను విధిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. అంగన్‌వాడీ నుంచి బడిలో చేర్పించేందుకు సంసిద్ధంగా తయారు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా గర్భిణి, బాలింతలకు ప్రభుత్వం అందించే సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోత్స్న, శివరాణి, టీచర్లు పాల్గొన్నారు.

మనోజ్‌కుమార్‌రెడ్డికి డాక్టరేట్



డాక్టరేట్ ప్రదానం చేస్తున్న విక్రమ్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: పరిశోధనలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని హిమాయత్‌నగర్ సమీపంలో గల చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీలో మనోజ్‌కుమార్‌రెడ్డికి డాక్టరేట్ ప్రదానం చేశారు. యూనివర్సిటీలో సూక్ష్మ జీవశాస్త్ర విభాగంలో ఎక్స్‌ప్లోరేషన్ ఆఫ్ కౌంటర్ యాక్షన్ మెకానిజమ్స్ అపార్ట్‌పై, మైక్రో ఆర్గనిజం ఆన్ ఎక్స్‌పోజర్ సిందాసిస్ కంపౌండ్స్ అనే అంశంపై ప్రొఫెసర్ డి.ఎస్.అనురాధ పర్యవేక్షణలో మనోజ్‌కుమార్‌రెడ్డి పరిశోధన చేశారు. ఈ సందర్భంగా చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి అభినందించి డాక్టరేట్ అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి డాక్టర్ సాత్విక రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య, రవీందర్, ప్రొఫెసర్ జగదీశ్వర్, రిసర్చ్ డీన్ కిష్టఫర్, సుందర్‌రామ్, ప్రొఫెసర్ ఏ.రాజు, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



షాబాద్: నామినేషన్‌కు వెళ్తున్న నాయకులు



మల్కాపూర్ నుంచి బస్సుల్లో జనాన్ని తరలిస్తున్న నేతలు

పీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి

షాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, ఎస్.రాంరెడ్డి పేర్కొన్నారు. గురువారం చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 3 వేల మందితో భారీ జన సమీకరణతో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం అందలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలను అందజేస్తోందన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నియంత పాలన పోయి బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వం వచ్చిందన్నారు. కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మంగలి చెన్నయ్య, పామెన నర్సింహులు, సహకార సంఘం వైస్ చైర్మన్ మద్దూరు మల్లేష్, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, మల్లేష్, జయమ్మ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు తమల్లి రవీందర్, నరేందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఖాజామీయా పటేల్, చిన్నయ్య, బుచ్చయ్య, మహేందర్‌గౌడ్, నర్సింహులు, ఆంజనేయులు, నాయకులుఅక్తర్‌పాషా, జాకీర్‌షరీఫ్, చేవెళ్ల స్వామి, సుభాష్‌రెడ్డి, రాహుల్‌గుప్తా, కిషోర్ నాయక్, సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాధవరెడ్డి, సత్యం, అమీర్‌పేట్ గోవర్ధన్‌రెడ్డి, తదితరులున్నారు.



చేవెళ్ల: ర్యాలీకి తరలిన శంకర్‌పల్లి నేతలు

నామినేషన్‌కు తరలిన నాయకులు

చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమం గురువారం రాజేంద్రనగర్‌లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించేందుకు ఆ పార్టీ నాయకులు పెద్ద ఎత్తునజన సమీకరణ చేసినట్లు తెలిపారు. నామినేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొంటున్నారని ఈ సందర్భంగా రాజేంద్రనగర్‌లో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసి కాంగ్రెస్‌పార్టీ నాయకులు ప్రజలను తరలించారు. కార్యక్రమంలో చేవెళ్ల, మల్కాపూర్, దామరగిద్ద, పామెన, ఆలూరు, కందవాడ, తదితర గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలను తీసుకెళ్లారు.

ర్యాలీకి తరలిన శంకర్‌పల్లి నాయకులు

చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా రంజిత్‌రెడ్డి రాజేంద్రనగర్‌లో వేస్తున్న నామినేషన్ కార్యక్రమానికి శంకర్‌పల్లి మున్సిపాలిటీ నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు తరలివెళ్లారు. చేవెళ్ల గడ్డపై రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని వివరించారు. శంకర్‌పల్లి మండలం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జన సమీకరణ చేసి రాజేంద్రనగర్‌కు తరలివెళ్లారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

మొయినాబాద్‌రూరల్: కాంగ్రెస్ గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు గోటికె రమేష్ పేర్కొన్నారు. గురువారం చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కేతిరెడ్డిపల్లిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గోటికె రమేష్ పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తుందన్నారు. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

స్వతంత్ర అభ్యర్థిగా అనంతరెడ్డి నామినేషన్



రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక నామినేషన్ పత్రాలు అందజేస్తున్న అనంతరెడ్డి

మొయినాబాద్: చేవెళ్ల ఎంపీ స్థానానికి పెద్దమంగళారం గ్రామానికి చెందిన కొంపల్లి అనంతరెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు వేశారు. చివరి రోజు గురువారం ఆయన రాజేంద్రనగర్‌లోని ఆర్‌ఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఆయన వెనక పెద్దమంగళారానికి చెందిన నాయకులు మండడి వెంకట్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, నర్సింహ్మారెడ్డి, సత్తిరెడ్డి త దితరులు ఉన్నారు. కొంపల్లి అనంతరెడ్డి గతంలో మొయినాబాద్ జెడ్పీటీసీ సభ్యుడిగా పనిచేశారు. కొంతకాలం టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. 2014లో టీడీపీ నుంచి టీఆర్ఎస్‌లో చేరారు. అప్పటి నుంచి టీఆర్ఎస్, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌లోనే ఉన్న ఆయన గురువారం ఆకస్మాత్తుగా స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే బీఆర్ఎస్ పెద్దల సూచనతోనే ఆయన నామినేషన్ వేసినట్లు ప్రచారం జరుగుతుంది.

చిన్నారులను ఒత్తిడికి గురి చేయొద్దు



చిన్నారులకు బహుమతులు ప్రదానం చేస్తున్న జ్యోతి

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి

కొత్తూరు: ఐదేళ్లలోపు చిన్నారులను చదువుకోవాలని, ఇతర వ్యాపకాలు వద్దంటూ ఒత్తిడికి గురిచేయొద్దని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి కోరారు. కొత్తూరు పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐదేళ్లు పైబడిన చిన్నారులకు గురువారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్‌డేలో ఆమె పాల్గొన్నారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువు పూర్తి చేసుకుని 1వ తరగతిలో చేరనున్న చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం జ్యోతి మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన సమాజ స్థాపనలో భాగంగా ప్రభుత్వం గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ మూడేళ్లలోపు చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు ఆట, పాటలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు వివరించారు. చిన్నారులు ఆటలు ఆడడం .. తమకు ఇష్టమైన పనులు చేస్తుంటే తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలే తప్ప కోపగించుకోవద్దన్నారు. చిన్నారులపై ఒత్తిడి పెంచితే వారు భయానికి గురయ్యే అవకాశం ఉందని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు ఇందిరా, అనిత, సుమతి, చిన్నారులు, పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి



మొయినాబాద్‌రూరల్: వీరన్న పేట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మధుసూదన్‌రెడ్డి తదితరులు

బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: నరేంద్రమోదీతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని మండల బీజేపీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వీరన్నపేట్, హిమాయత్‌నగర్ గ్రామాల్లో బీజేపీ నాయకులు ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మోదీ నేతృత్వంలో కేంద్ర సంక్షేమ పథకాలపై ప్రజలు ఎంతో ఆకర్షితులైయ్యారని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పేద బడుగు వర్గాల కోసం అనేక సంక్షేమ, పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోర నర్సింహ్మారెడ్డి, రాజమల్లేష్, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చేవెళ్ల: ఇంటింటి ప్రచారంలో ఎంపీపీ విజయలక్ష్మి తదితరులు

పామెన గ్రామంలో..

చేవెళ్ల: చేవెళ్ల పార్లమెంట్‌లో బీజేపీదే గెలుపని ఎంపీపీ విజయలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని పామెన గ్రామంలో గురువారం ఇంటింటికి బీజేపీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి, పేదల సంక్షేమ పథకాలను గుర్తించి ఓటు వేయాలన్నారు. లేనిపోని హామీలు, ఓట్ల కోసం జిమ్మికులు చేసే పార్టీ బీజేపీ కాదన్నారు.ప్రతి ఒక్కరు బీజేపీకి ఓటు వేసి కొండా విశ్వేశ్వర్‌రెడ్డినే గెలిపించాలని కోరారు. బీజేపీ అంటేనే ఒక సిద్ధాంతం ఉన్న పార్టీని అన్నారు. దేశంలో మోదీ ప్రభంజనం నడుస్తోందని మోదీనే మరోసారి ప్రధాని కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాండురంగారెడ్డి, అనంత్‌రెడ్డి, రమణారెడ్డి, శర్వలింగం, అభిలాస్‌రెడ్డి, వైభవ్‌రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, క్రిష్ణమోహన్, శ్రీనివాస్, జయసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై చర్యలు తీసుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రియాంక

సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ప్రియాంక

నందిగామ: వేసవిని దృష్టిలో పెట్టుకొని మండల ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ప్రియాంక సూచించారు. మండల సర్వసభ్య సమావేశం మండల కేంద్రం నందిగామలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఎంపీపీ ప్రియాంక అధ్యక్షతన నిర్వహించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున కేవలం విద్యుత్, తాగునీటి సమస్యలపై మాత్రమే చర్చ సాగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక అధికారులు జాగ్రత్తగా ఉండాలని, గ్రామాల్లో విద్యుత్, తాగునీటి సమస్య ఏర్పడితే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పైపులైన్ల లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా అయ్యేలా చూడాలన్నారు. అలాగే, బోరు మోటార్లు రిపేరు వస్తే వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. గత కొన్ని ఏళ్లుగా మండల సర్వసభ్య సమావేశానికి సర్పంచులు హాజరు కాలేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. సర్పంచుల పదవీ కాలం పూర్తయిన తర్వాత నిర్వహించే ఈ సమావేశంలో ప్రత్యేకాధికారులు హాజరు కావడం సంతోషకరమన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ మంజుల, ఎంపీటీసీలు కలమ్మ, కోఆప్షన్ సభ్యుడు బేగ్, ఎంపీడీఓ సుమతి, తహసీల్దార్ రాజేశ్వర్, ప్రత్యేకాధికారులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ వైస్ ఎంపీపీ నరేందర్‌రెడ్డి దంపతులు

షాద్‌నగర్: మండలంలోని కంసాన్‌పల్లిలోని నిరుపేద కుటుంబానికి చెందిన బైండ్ల లక్ష్మయ్య ఇంటి నిర్మాణానికి మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్, మాజీ సర్పంచ్ బసిరెడ్డి పద్మ దంపతులు గురువారం రూ.25వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ... నిరుపేదలను ఆదుకునేందుకు తాను ఎల్లవేళలా ముందుంటానని అన్నారు. ప్రతి ఒక్కరు సేవాభావం పెంపొందించుకోవాలని, సంపాదించిన దానిలో కొంత మొత్తాన్ని సమాజాభివృద్ధికి, నిరుపేదల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని సూచించారు.

పుస్తెమెట్టెల అందజేత

కేశంపేట: నిరుపేద యువతి వివాహానికి గ్రామ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి పుస్తెమెట్టెలను అందజేశారు. మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలోని లక్ష్మీకాంత్, లలిత దంపతుల కుమార్తె వివాహం శుక్రవారం జరుగనుండటంతో విష్ణువర్ధన్‌రెడ్డి పెళ్లి కుమార్తె కుటుంబ సభ్యులకు అందజేశారు.



పుస్తెమెట్టెలను అందజేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

మేడే స్ఫూర్తితో పోరాటాలు ఉధృతం చేస్తాం

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పర్వతాలు

షాద్‌నగర్: మేడే స్ఫూర్తితో కార్మిక పోరాటాలు ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో మేడేకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పర్వతాలు మాట్లాడుతూ.. ఎంతో కాలం పోరాటాలు నిర్వహించి సాధించుకున్న కార్మిక చట్టాలను బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. కార్మికుల చట్టాలను నాలుగు కోడ్‌లోని మార్చడం దారుణమన్నారు. పరిశ్రమల్లో కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని మండిపడ్డారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కరువైందని, ప్రమాదకరమైన యంత్రాల మధ్య పని చేసే కార్మికులకు యజమాన్యాలు కనీసం రక్షణ కవచాలు అందించడం లేదని వాపోయారు. కార్మికుల పక్షాన నిలబడాల్సిన కేంద్రం ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాలను కాపాడుకోవడం కోసం మేడేను పోరాట దినంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హక్కుల సాధన కోసం కార్మికులందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనునాయక్, లింగంనాయక్, రాజు, రవి, మధన్ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పర్వతాలు, నాయకులు

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతోందని దామర్లపల్లి మాజీ సర్పంచ్ బోకుల లింగం, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని దామర్లపల్లిలో హనుమాన్ ఆలయంలో గణపతిపూజ, పుణ్యాహవచనం, మాతృక అఖండదీప స్థాపన, పంచగవ్య మేళనం, నాందియోగిని వాస్తు క్షేత్ర పాలక నవగ్రహా బ్రహ్మాది మండప వేదికా స్థానం మహాపూజ, జలాధివాసం, అగ్ని ప్రతిష్ఠాపన, మహాగణాధిహోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... మారుమూల గ్రామాల్లో ఇంత మంచిగా దేవాలయం నిర్మించి పూజలు చేయడం అభినందనీయమని కొనియాడారు. వేద పండితులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు దయాకర్‌చారి, బాలకృష్ణారెడ్డి, మల్లేశ్, బల్వంత్‌రెడ్డి, కృష్ణ తదితరులున్నారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ సర్పంచ్ లింగం, పెంటారెడ్డి, దయాకర్‌చారి, తదితరులు

మాదిగ సదస్సును విజయవంతం చేయండి

ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు భానుప్రసాద్ మాదిగ

చేవెళ్ల: ఎస్సీ రిజర్వేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలని అందుకు సహకరిస్తున్న బీజేపీకి నరేంద్ర మోదీకి మద్దతు ఇవ్వాలని ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాని భానుప్రసాద్ మాదిగ అన్నారు. గురువారం ఆయన ఎంఎస్ఎఫ్ నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. దీని కోసం ఉస్మానియా యూనివర్సిటీలో 27వ తేదీన జరిగే తెలంగాణ యూనివర్సిటీల మాదిగ విద్యార్థుల సదస్సును పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. మాదిగ రిజర్వేషన్ల ప్రక్రియ చివరి దశలో ఉందని చెప్పారు. సుప్రీం కోర్టులో కూడా తీర్పును రిజర్వ్ చేసి ఉంచడం జరిగిందని త్వరలోనే ఈ తీర్పు సానుకూలంగా వచ్చేలా కృషి చేస్తున్న మోదీ ప్రభుత్వం మరోసారి కేంద్రంలో రావాల్సిందేనని చెప్పారు. అందుకే మంద క్రిష్ణమాదిగ మాదిగలంతా తప్పనిసరిగా మోదీ ప్రభుత్వం వచ్చేలా మద్దతు తెలిపి బీజేపీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఆయన చేస్తున్న పోరాటానికి న్యాయం జరుగుతుందని వివరించారు. ఈ సదస్సుకు మాదిగలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంఎస్ఎఫ్ నాయకులు శ్రీధర్, శంకర్, శ్రీకాంత్ ఉన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

ఓట్ల కోసం కులమతాల మధ్య బీజేపీ చిచ్చు

- కాంగ్రెస్ గెలుపుతో బీఆర్ఎస్ పీడ వదిలిపోయింది..
- పీసీసీ సభ్యుడు మహ్మద్ అలీఖాన్‌బాబర్

షాద్‌నగర్ రూరల్: ఓట్లకోసం బీజేపీ మతాల మధ్య చిచ్చుపెడుతోందని టీపీసీసీ సభ్యుడు మహ్మద్‌అలీఖాన్‌బాబర్ అన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలను రెచ్చగొట్టేందుకు బీజేపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో రాజస్థాన్‌లో ప్రధానమంత్రి మోదీ మహిళల పుస్తెల గురించి మాట్లాడి వారిని కించపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీగా నిలిచిందని, ఎంతో మంది నిరుపేదలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. దేశ స్వాతంత్ర్య సమయంలో ఎంతోమంది కాంగ్రెస్ నాయకులు బ్రిటీష్ పాలకుపై పోరాటంచేసి జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. దేశ భక్తులమని చెప్పుకునే బీజేపీ నాయకులు ఎంతమంది స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారో చెప్పాలని ఎద్దేవా చేశారు. దేవుళ్ల పేరు చెప్పుకొని ఓట్లు అడిగే బీజేపీ దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాష్ట్రానికి పదేళ్లుగా పట్టిన బీఆర్ఎస్ పీడ వదిలిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ గెలిచింది, రాష్ట్రంలో కరువు వచ్చిందని మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎంపీగా గెలిచిన నువ్వు ఎన్నిసార్లు నీ నియోజకవర్గానికి వచ్చావు, ఎన్ని నిధులు తీసుకువచ్చావో చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ ఇద్దరు తోడు దొంగలేనని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటువేస్తే బీజేపీకి వేసినట్లేనని వెల్లడించారు. ప్రజలు ఆ పార్టీల చీకటి ఒప్పందాన్ని గమనించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. సమావేశంలో నాయకులు రఘు, వీరేశం, హరినాథ్‌రెడ్డి, ఎండీ.ఇబ్రహీం, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మహ్మద్ అలీఖాన్‌బాబర్